RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 57 | శుక్రవారం 12. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



# తెలంగాణ కీలక ప్రాజెక్టులకు కేంద్ర సహకారం చేయండి

## పీఎంను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. నీతి ఆయోగ్ సమావేశం అనంతరం న్యూఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసి పలు ప్రతిపాదనలను సమర్పించారు.రాష్ట్ర భవిష్యత్ అవసరాల దృష్ట్యా గోదావరి జలాల వినియోగానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2లో 122.9 కిలోమీటర్ల విస్తరణకు రూ.38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ప్రాజెక్టును ఆమోదించాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని, దక్షిణ భాగాన్ని కూడా ఒకేసారి ఆమోదించాలని ప్రధానమంత్రిని కోరారు. అలాగే హైదరాబాద్--అమరావతి--బందర్ పోర్ట్ 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# 12 ఏళ్లలో దేశ రూపురేఖలు మార్చాం

- కాంగ్రెస్ పాపాలను కడుక్కుంటూ వచ్చాం
- 'వికసిత్ భారత్-2047' లక్ష్యంగా వేగంగా ముందుకు వెళ్తున్నాం
- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

2



కాంగ్రెస్ పాలనలో దేశంలోని వ్యవస్థలు దెబ్బతిన్నాయని, వేల కోట్ల రూపాయల కుంభకోణాలతో దేశాభివృద్ధి వెనక్కి వెళ్లిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలతో కాదు, చేతలతో అభివృద్ధి చేసి చూపించామని ఆయన పేర్కొన్నారు. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశంలో మోదీ ప్రసంగించారు. దేశ ప్రజలు తనకు 12 ఏళ్లపాటు ప్రధానిగా పనిచేసే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని, అందుకు 140 కోట్ల మంది భారతీయులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# ఘనాకు దన్ను

ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పూర్తి సహకారం

సచివాలయంలో ఘనా ప్రతినిధి బృందంతో భేటీ

అక్కడ ఫార్మా హబ్ ఏర్పాటుకు రాష్ట్రం తోడ్పాటు

వెల్లడించిన మంత్రి శ్రీధర్ బాబు



2



# రెవెన్యూ కార్యాలయాలకు మహర్దశ

- శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం కీలక నిర్ణయం!
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ట పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తాం



# సైబర్ టవర్స్ సమీపంలో రూ.3,000 కోట్ల ప్రభుత్వ భూమికి రక్షణ

15 ఎకరాలకు హైడ్రా ఫెన్సింగ్ ▪ హైకోర్టు ఆదేశాలతో చర్యలు

2

## రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేశాం: సీపీ సజ్జనర్

హైదరాబాద్: గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు.



## కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులు
- పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం

## ఆన్లైన్ బెట్టింగ్‌కు ఒకరు బలి



కామారెడ్డి : ఆన్లైన్ బెట్టింగ్ లో సుమారు 12 లక్షల రూపాయల వరకు డబ్బులు పోగొట్టుకున్న ఓ వ్యక్తి జీవితం పై విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడిన సంఘటన కామారెడ్డి పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. కామారెడ్డి పట్టణ సీఐ నరహరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి పట్టణంలోని ఎమ్మార్ కాలనీకి చెందిన అంకం క్రాంతి కుమార్ (40) అనే వ్యక్తి గత కొంతకాలంగా ఆన్లైన్ బెట్టింగ్ పాల్పడుతుండేవాడని పేర్కొన్నారు.



## టీఆర్ఎస్ పేరుపై బీఆర్ఎస్ అభ్యంతరం

హైదరాబాద్: కవిత రాజకీయ పార్టీ తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్)పై బీఆర్ఎస్ అభ్యంతరం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. టీఆర్ఎస్ పేరు తెలంగాణ సెంటిమెంట్‌తో ముడిపడి ఉందని, అందువల్ల ఆ పేరు కేటాయించవద్దని ఈసీని కోరింది.

## డ్రగ్స్, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలి

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే శాఖ అని, యూనిఫాం ఒక హోదా కాదు.. కోట్లాది ప్రజల నమ్మకానికి ప్రతీక





# పీవోకేలో కూలిన పాక్ హెలికాప్టర్

- 21 మంది సైనికులు మృతి

4

పాకిస్థాన్ ఆర్మీ హెలికాప్టర్ కూలి, 21 మంది సైనికులు చనిపోయినట్లుగా సమాచారం.

## రాష్ట్ర, జిల్లా స్థాయి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త బస్ పాసులు



- కొత్త బస్ పాసులు ఇవ్వాలంటూ ఐ అండ్ పీఆర్ కమిషనర్ ఆర్టీసీకి లేఖ
- 2026-2028 సంవత్సరాలకు కొత్త అక్రిడిటేషన్లు జారీ

## సదరన్ కమాండ్ జీఓసీ-ఇన్-సీ గవర్నర్‌తో భేటీ



**హైదరాబాద్:జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిది)**
పుణెలోని సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్- ఇన్-చీఫ్ (జీఓసీ-ఇన్-సీ) లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్ (ఏవీఎస్ఎం,ఎస్ఎం) తెలంగాణలో అధికారిక పర్యటనలో భాగంగా గురు వారం లోక్ భవన్‌లో తెలం గాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.సదరన్ కమాండ్‌కు చెందిన పలువురు సీనియర్ సైనిక అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్ సదరన్ కమాండ్ పరిధిలో చేపడుతు న్న వివిధ కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు,భద్రతా చర్యల గురించి గవర్నర్‌కు వివరిం చారు.అనంతరం మెదక్--నిజామా బాద్--ఆదిలాబాద్--కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కూడా లోక్ భవన్‌లో గవర్నర్ ను కలిశారు.గండిపేట చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు గవర్నర్‌ను కలిశారు.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్దా వెంకట సూర్య ప్రకాశ రావు,సంస్థకు చెందిన ఇతర సభ్యులతో కలిసి లోక్ భవన్ లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను కలిశారు.గవర్నర్‌తో జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం నాయకుల భేటీ జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షు లు చందా లింగయ్య దొర, సంఘం ప్రతినిధులతో కలిసి గురువారం లోక్ భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ పొందుపరిచిన నిబంధనల ప్రకారం తెలంగా ణలోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో పెసా చట్టం,1/70 చట్టం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని గవర్నర్ కు జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం ప్రతి నిధులు కోరారు.గిరిజన ప్రాంతాల్లో ఇసుక,ఖనిజ వనరుల వెలికితీత బాధ్యతలను స్థానిక గిరిజనులకే అప్పగించాలని,ఆ నిధులను గిరిజన అభివృద్ధి ప్రాంతాలకే వెచ్చించేలా చూడాలని గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి,భాషా పరిరక్షణ ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొమురవెల్లి కాంగ్రెస్ నాయకులు



**కొమురవెల్లి.జూన్.11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా లింగ బలిజ సమాజ సంఘం అధ్యక్షులు ఊ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ గురువారం రోజున దుద్దెడలోని మినర్వా హోటల్‌లో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఎంపీతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కార్ ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై సానుకూలంగా స్పందించి, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు, అలాగే తొందరలో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి దర్శించుకుంటనాని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు బొచ్చు ఎల్లయ్య యాదవ్, సార్ల కోల్ బాయ్ కనకయ్య, ఎరుపుల రాజు, ఉప్పల వంశీకృష్ణ, చింతల రమేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్దిపేట జిల్లా లింగ బలిజ సమాజ సంఘ సభ్యులు హాజరయ్యారు.

## ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్



**హుస్నాబాద్, జూన్ 11 (తెలంగాణ వాణి)**
రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, శాఖల వారీగా ఖాళీల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలకు బదులుగా శాశ్వత నియామకాలు చేపట్టాలని, టీజీపీఎస్సీ ద్వారా వార్షిక నియామక క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అంతయ్య, బిచ్చాల శ్రీనివాస్, ఎండీ అయూబ్, దండుగుల రాజు, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

### వ్యవసాయ అధికారిణి రెహానా



**డిండి, జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని డిండి, తాక్లపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల్లో పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి రెహానా తెలిపారు.జనుము 40 కిలోల బస్తా ధర రూ.6,220 కాగా, 50 శాతం సబ్సిడీతో రైతులు రూ.3,110 చెల్లించి పొందవచ్చున్నారు. అలాగే జీలుగు 30 కిలోల బస్తా ధర రూ.4,905 కాగా, సబ్సిడీ అనంతరం రూ.2,452.50కే అందజేస్తున్నట్లు తెలిపారు. రెండు ఎకరాల భూమికి సుమారు 30 కిలోల జనుము లేదా జీలుగు విత్తనం అవసరమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతితో పీఏసీఎస్ కేంద్రాలను సంప్రదించి విత్తనాలు పొందాలని సూచించారు.

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం

- **మున్సిపల్,శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.**
- **జిల్లా అభివృద్ధికి పరి పాలనా కేంద్ర బిందువుగా నూతన కలెక్టరేట్.**
- **కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దు తాం.**
- **రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**





**కరీంనగర్:జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిది)**
కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తు న్న నూతన కలెక్టరేట్ భవ నాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాల యంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి,భవనం లోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.
గతంలో ప్రారంభమైన కలెక్టరే ట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచి పోయాయని,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవం తం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు.ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు,సాంకేతిక వసతు లు,పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు .ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంత రం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకు వచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించే లా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.
సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయి లో గ్రీనరీ,ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.పర్యావరణ హిత వాతావరణం,విశా లమైన కార్యాలయాలు,ప్రజ లకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సము దాయంగా నిలుస్తుందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషి స్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.
జిల్లాను పరిశ్రమలు,పర్యాట కం,విద్య,వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకె ళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.సహచర మంత్రు లు శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,స్థానిక ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.
శాతవాహన విశ్వవిద్యాల యం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంద ని,లా కాలేజీ,ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరిం చాయని చెప్పారు.గతంలో నిలిచిపోయిన విద్యా అభి వృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొ న్నారు.
ఆరోగ్య రంగంలో కరీంనగర్ ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు.నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురా నున్నట్లు వెల్లడించారు.
మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభి వృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)డి.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల,అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,కార్పొ రేటర్లు,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ‘తుడుం దెబ్బ’ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి: రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ పిలుపు



**ఇచ్చోడ, జూన్ 11 (తెలంగాణ వాణి విలేకరి)**
ఆదివాసీల హక్కుల పరిరక్షణ, జల్-జంగిల్-జమీన్ (నీరు-అడవి-భూమి) సంరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న ఆదివాసీ హక్కుల పోరాట సమితి ‘తుడుం దెబ్బ’ తెలంగాణ రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం కొమరం భీమ్ కాలనీలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెల 14వ తేదీ (ఆదివారం) ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కేసీబీ గార్డెన్‌లో తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు పోడు భూముల హక్కుల సాధన, ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం మరియు ఐదో షెడ్యూల్ సమర్థవంతమైన అమలు కోసం తుడుం దెబ్బ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాలు, హక్కుల ఉల్లంఘనలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమావేశం కీలకంగా మారనుందన్నారు. ఈ సమావేశానికి తుడుం దెబ్బ జాతీయ నాయకత్వం ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన తదుపరి వ్యూహాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అలాగే అనుబంధ సంఘాలైన ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి యువజన సంఘం, ఆదివాసి కార్మిక సంఘం, ఆదివాసి ఉద్యోగుల సంఘం, ఆదివాసి నిరుద్యోగ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు తప్పనిసరిగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు వెట్టి మనోజ్, అర్క శేషారావు, గేడం విష్ణు, సలాం వరుణ్, ఆత్రం గణపతి, వేడామ ముకుందరావు, తొడసం ప్రకాష్, కుమ్ర గోవింద్, గోడం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రమాదకర గర్భధారణకు విజయవంతమైన శస్త్రచికిత్స

**తల్లి, శిశువు క్షేమం.**





**పెద్దపల్లి, జూన్ 11 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన 27 ఏళ్ల గర్భిణీకి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్యులు అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తల్లి, శిశువు ప్రాణాలను కాపాడారు. గర్భిణీ గత కొంతకాలంగా జిల్లా ఆసుపత్రిలో క్రమం తప్పకుండా యాంటినేటల్ చెకప్‌లు చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కాన్‌లో ఆమెకు పూర్తి ప్లాసెంటా ప్రీవియా (కంప్లీట్ ప్లేసెంట ప్రీవియా ) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ పరీక్షలో కూడా అదే నిర్ధారణ కావడంతో వైద్య బృందం అప్రమత్తమైంది. ఈ పరిస్థితిలో ప్రసవ సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగే ప్రమాదం ఉన్నందున జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. శస్త్రచికిత్స కోసం నాలుగు యూనిట్ల రక్తాన్ని సిద్ధంగా ఉంచి, అత్యంత జాగ్రత్తగా సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించారు.శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని సమర్థవంతంగా నియంత్రించి, తల్లి, శిశువును క్షేమంగా ఉంచడంలో వైద్య బృందం విజయవంతమైంది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.తల్లి, శిశువు సురక్షితంగా ఉండటంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేస్తూ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందం, ఓటీ సిబ్బందిని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ శస్త్రచికిత్సలో గైనకాలజిస్టులు డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీదేవి, అనస్థీషియా నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# తెలంగాణలోనే ఆదర్శ మార్కెట్‌గా పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్

- **అతి త్వరలో మేకల మండి, చేపల మార్కెట్ నిర్మాణం**
- **త్వరితగతిన దుకాణాల సముదాయాల నిర్మాణ పనులు**
- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, జూన్ 11, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. యార్డు పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 172 దుకాణాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువుల్లోగా వీటిని పూర్తి చేసి లైసెన్స్ వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.
భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్‌తో పాటు ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్ ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యాపారులు, స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు.
మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి భూమి కేటాయింపు అంశం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు.
మార్కెట్ ఆదాయం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరి పృథ్వీ రాజ్, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

### తావకలాపురం గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య



**డిండి జూన్ 11( తెలంగాణ వాణి ప్రతినిధి )**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తవక్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య, సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తవక్లాపూర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీస్ పాఠశాల ఉపాధ్యాయులు జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్లు మరియు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు తవక్లాపూర్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం



**నారాయణఖేడ్, జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, విద్యా హక్కు చట్టం అమలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ తదితర అంశాలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నారాయణఖేడ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా దత్తు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, విద్యా హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ విద్యకు ప్రత్యేక నిధుల కేటాయింపు వంటి డిమాండ్లను ప్రభుత్వానికి ప్రతిపాదించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు అశోక్ రెడ్డి, ఆర్పీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలిగే జీవన్, బీఎస్పీ నాయకుడు పండరి, ప్రజాసంఘాల నాయకులు రవీందర్ నాయక్, సాయిరాం, పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతుర్తి లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



**ధర్మారం :జూన్ 11(తెలంగాణ వాణి )**
ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామంలో ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సరైన ఆధారాలు లేని 33 వాహనాలకు ఫైన్ విధించారు. అనంతరం ప్రజలతోకమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గంజాయి, మత్తు పదార్థాల వాడకం తో వచ్చే సమస్యల పై అవగాహనా కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పాటించాలని సూచించారు. సిసి టివి కెమెరాల ప్రాముఖ్యత, మహిళల భద్రత, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్ఐ నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో బసంత్ నగర్ ఎస్ఐ, పోలీస్ లు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల మోదీ పాలన అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనం : రవికుమార్ యాదవ్



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూన్ 11 (తెలంగాణ వాణి విలేకరి)**
ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం, దేశ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ భారత్‌ను ప్రపంచ వేదికపై ఉన్నత స్థానంలో నిలిపారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు గ్రాంట్లు, మౌలిక సదుపాయాలు, రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించిందన్నారు. పీఎం కిసాన్, స్వచ్ఛ భారత్, ఫిట్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్టార్టప్ ఇండియా వంటి పథకాల ద్వారా రైతులు, యువత, మహిళలు, పేదలకు ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. దేశంలో రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ లావాదేవీలు గణనీయంగా పెరిగాయని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతమైందన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ కూడా ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బల్దా అశోక్, రవీందర్ రావు, ప్రభాకర్ యాదవ్, రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంబి మండలం గ్రామాల అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

**నిర్మల్, జూన్:11(తెలంగాణ వాణి ప్రతినిధి)**
పెంబి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఇటిక్యాల తండా, కోలం గూడా, చాకిరేవు, గమ్మెన ఎంగ్లాపూర్, ధూందారి, చేర్యాల కడెం మండలంలోని మిద్దెచింతల, అల్లంపల్లి, ఇస్లాంపూర్, అద్దాల తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉన్న అడ్డంకులు తొలగించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలకు కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగు పరిచేలా రెవెన్యూ భూమిలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చొరవ చూపుతామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన రోడ్డు రవాణా కల్పించేందుకు అవసరమైన చోట ఐరన్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని చెప్పారు. ఆయా గ్రామాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వివరించారు. ఎఎన్ఎం, ఆశాలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. నిరంతరం పరిశుద్ధ్య పనులు కొనసాగించాలన్నారు.



కోలం గూడాలో మొక్కలు నాటారు. అక్కడ నుంచి రోడ్డు సౌకర్యం లేని పలు గ్రామాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులతో కలిసి బైక్ పై పలు గ్రామాలు తిరిగారు. గమ్మెన ఎంగ్లాపూర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. టవర్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన గ్రామ రైతు చిన్నయ్యను అభినందించారు. స్థలాన్ని వెంటనే బిఎస్ఎన్ఎల్ కు అప్పగించి, పనులు ప్రారంభం చేయించి, గ్రామస్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు తీరుస్తామన్నారు. రాళ్ళవాగు పై ఐరన్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**అధికారుల సమన్వయంతో ప్రజల సమస్యలు దూరం చేయాలి: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

పెంబి, కడెం మండలాలలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పెంబి, కడెం మండలాలలో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, వంతెనలు, సెల్ టవర్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో అటవీ నిబంధనల కారణంగా ఆలస్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే పలుమార్లు సమస్యల పరిష్కారం పై అధికారులతో సమావేశాలు నిర్వహించడంతోపాటు, రెవెన్యూ శాఖ మంత్రి తో కూడా సమస్యల ప్రస్తావన జరిగిందని అన్నారు. త్వరలోనే మరోసారి మంత్రిని కలిసి, అటవీ అనుమతుల కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. అటవీ అధికారులు తమ పరిధిలో ఉన్న అంశాల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని వివరించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి., డిపివో శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, వివిధ శాఖల అధికారులు స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనలో శ్రేష్ఠతకు గీతం ప్రాధాన్యం

**మెంటరింగ్ ద్వారా పెంపొందించే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం**

**పటాన్ చెరు, జూన్ 11, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, తన ప్రాంగణాలన్నింటిలో పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, విద్యాపరమైన శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించడానికి ఉద్దేశించిన 'మెంటరింగ్ ద్వారా గీతం పరిశోధనలో శ్రేష్ఠత' అనే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిపుణుల మార్గదర్శకత్వం, విజ్ఞానాన్ని పంచుకునే సమావేశాల ద్వారా పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వ్యూహాత్మక కార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ మంజుల రావు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గీతంలోని ఓరల్ పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హైందవి బల్లా 'వైద్య సాంకేతికత, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణ' అనే అంశంపై జూన్ 18న సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభ ఆన్ లైన్ ఉపన్యాసం ఇస్తారని, దీనిని డాక్టర్ ధ్రుబ చౌదరి సమన్వయం చేస్తారని వెల్లడించారు. ఈ ఉపన్యాసం, వైద్యం, దంతవైద్యం, బయోమెడికల్ ఇంజనీరింగ్, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్ టెక్నాలజీల కలయికను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణపై దృష్టి సారిస్తుందని తెలియ జేశారు. అనువాద, ఆవిష్కరణ ఆధారిత ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులకు అవసరమైన నైతిక ఆమోదాలు, క్లినికల్ ధ్రువీకరణ, నియంత్రణ మార్గాలు, డాక్యుమెంటేషన్, సమ్మతి అవసరాలతో సహా, వైద్యపరంగా సంబంధిత పరిశోధనను నిర్వహించడంలో ఇమిడి ఉన్న పరిపాలనా, నియంత్రణ ప్రక్రియలను ఈ చర్చలు వివరిస్తాయన్నారు. ఈ రంగంలోని ప్రముఖ నిపుణులు పంచుకునే అంతర్దృష్టుల నుంచి ప్రయోజనం పొందడానికి, ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా విశ్వవిద్యాలయం పరిశోధన అధ్యాపకులను, పోస్ట్ డాక్టోరల్ స్కాలర్లను, పీహెచ్.డీ. స్కాలర్లను, వర్ధమాన పరిశోధకులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. బయో మెటీరియల్స్, బయోఇంజనీరింగ్ పై పరిశోధనా ఆసక్తులు కలిగిన, శాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన విశిష్ట పరిశోధకురాలు ప్రొఫెసర్ సునీతా హో మార్గదర్శనంలో, ఈ ఏడాది ప్రారంభంలో 'మెంటరింగ్ ద్వారా పరిశోధనలో శ్రేష్ఠత' అనే కార్యక్రమం రూపుదిద్దుకున్నట్టు వివరించారు. ప్రొఫెసర్ హో మే నెలలో గీతంను సందర్శించి, ఒక పరిశోధన, మెంటరింగ్ రిట్రీట్ ను నిర్వహించి, ఈ మెంటర్ షిప్ ఆధారిత పరిశోధన కార్యక్రమానికి పునాది వేసినట్టు తెలియజేశారు. గీతం ప్రాంగణాలన్నింటిలో సహకార, అంతర్-విషయ, ప్రభావవంతమైన పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి విద్యా, పరిశోధన వర్గాల నుంచి చురుకైన భాగస్వామ్యం కోసం నిర్వాహకులు ఎదురు చూస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మెదక్ ఖిల్లాను దేశస్థాయిలో గుర్తింపు తేవాలన్న మెదక్ జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా జూన్ 11: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
గురువారం రోజునజిల్లా కలెక్టర్ మాట్లాడుతూటూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు.. ప్రజాపాలనప్రగతి ప్రణాళికకార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.. మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు.. మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు..అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు.జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు... మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు.



## ఆర్డీవో, ఎమ్మార్వో, ఐఓసీ కార్యాలయాలను పట్టణంలోకి తరలించాలి

**హుస్నాబాద్, జూన్ 11 (తెలంగాణ వాణి ఆర్‌సి):**



హుస్నాబాద్ పట్టణానికి దూరంగా ఉన్న ఆర్డీవో, ఎమ్మార్వో, ఐఓసీ కార్యాలయాలను పట్టణంలోకి తరలించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేదలు, వృద్ధులు రవాణా సౌకర్యాల లేమితో కార్యాలయాలకు చేరుకోవడం కష్టంగా మారిందన్నారు. అధికారులు అందుబాటులో లేకపోతే గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోనే ప్రభుత్వ భూమి, పాత కార్యాలయ స్థలాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని వినియోగించలేదని విమర్శించారు. ప్రజల ఇబ్బందులను దృష్టి లో ఉంచుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని కార్యాలయాలను పట్టణంలోకి తరలించే చర్యలు చేపట్టాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పులుగు వీరారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల వెంకటేశ్వర్లు



**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,( జూన్ 11)**
వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పులుగు వీరారెడ్డి అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ ది ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమ్మల గ్రామంలోని పులుగు వీరారెడ్డి నివాసానికి వెళ్లిన నాగుర్ల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ,ప్రత్యేక తెలంగాణ సాధన కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. వీరారెడ్డి మరణం తెలంగాణ ఉద్యమ వర్గాలకు తీరని లోటని పేర్కొన్న వెంకటేశ్వర్లు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, ఉద్యమకారులు గుర్రం రఘు,తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి,రత్నాకర్ రెడ్డి, సునీత, సంధ్య,కవిత,లింగారెడ్డి, రామచంద్ర రెడ్డి,ఎండి మోహినుద్దీన్, సురేందర్, బాబు, వెంకన్న, రాజు, స్వామి,మోహన్ రెడ్డి, తిరుపతి,పరుశరాములు, భీమ్ రావు,ప్రతాప రెడ్డి,గ్రామస్తులు పాల్గొని పులుగు వీరారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. "తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు ఎప్పటికీ మరువలేనివి. పులుగు వీరారెడ్డి ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి" అని నాగుర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జూన్ : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మావల మండల కేంద్రంలోని కేఆర్కే కాలనీలో లబ్ధిదారుల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్లకు సంబంధించిన విద్యుత్, త్రాగునీరు, శానిటేషన్, ఇతర పెండింగ్ పనులన్నింటినీ వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ స్థానిక గాంధీ పార్క్‌ను సందర్శించి, పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్‌లో నిర్మిస్తున్న 7 ఫామ్ పాండ్స్, 5 బోర్ వేల్ రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీటితో పాటు పిల్లలను ఆకట్టుకునే చిల్డ్రన్ ట్రైన్, పార్క్‌లోని ఇతర మరమ్మతు పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన



కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ రాజు, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ శ్రీనివాస్‌లతో పాటు ఇంజనీరింగ్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల. అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## కళాశాల చరిత్రలో ఎక్కువ మార్కులు సాధించి రికార్డు సృష్టించిన అఖిల

**పటాన్ చెరు, పెద్ద శంకరం పేట, జూన్ 11,(తెలంగాణ వాణి రిపోర్టర్,):**



పెద్ద శంకరం పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్రలో మొట్ట మొదటి సారి గా గంపల అఖిల అనే విద్యార్థిని సి ఇ సీ గ్రూప్ మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. ఆమెకు గురువారం నాడు విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో 474 మార్కులు వచ్చాయి. మొత్తం 500 మార్కుల కు గాను 474 మార్కులు సాధించి కళాశాల చరిత్రలో రికార్డు నెలకొల్పింది. ఇప్పటి వరకు ఏ విద్యార్థి కూడా ఇన్ని మార్కులు సంపాదించ లేరు. ప్రత్యేకంగా ఎకనామిక్స్ లో 99 మార్కులు ఈ కలశాల నుండి ముగ్గురు విద్యార్థులు సంపాదించుకున్నారు. సంబంధిత లెక్చరర్ మల్లేశం ను పలువురు అభినందించారు. అలగే అఖిల రికార్డు స్థాయిలో మార్కులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, లెక్చరర్లు మల్లేశం, అనంత రాజు శర్మ, రాజు తదితరులు ఆమెను అభినందించారు.

## అనుమతులు లేకుండా గ్రావెల్ త్రవ్వకాలు

**విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టిన ట్రాక్టర్**



**జూలూరుపాడు : జూన్ 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గురువారం తెల్లవారుజామున మట్టి దందా చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు నల్లబండ బోడు, సీతారామ ప్రాజెక్టు మట్టిని ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో మట్టి లోడుతో వేగంగా వెళ్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తూ అదుపుతప్పి అనంతారం గ్రామ సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ధాటికి రెండు విద్యుత్ స్తంభాలు విరిగి ట్రాక్టర్‌పై పడ్డాయి. అదే సమయంలో విద్యుత్ తీగలు డ్రైవర్‌పై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్ విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. మంటలు వ్యాపిస్తున్న క్రమంలోనే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫ్యూజులు కాలిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తీవ్ర గాయాల పాలైన డ్రైవర్ ని ఖమ్మం ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. గత ఏడాది కాలంగా , నల్లబండ బోడు నుంచి చీమలపాడు గుట్టల వరకు సుమారు 10 కిలోమీటర్ల ,మేర సీతారామ ప్రాజెక్టుకు ఇరువైపులా ఉన్న మట్టిని ఇష్టారాజ్యంగా అక్రమార్కులు తవ్వేస్తున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో, సెలవు దినాల్లో జేసీబీల సాయంతో అధిక సంఖ్యలో ట్రాక్టర్లలో మట్టిని అక్రమంగా తరలించి అధిక ధరలకు విక్రయించి ధనార్జనే ధ్యేయంగా దండుకుంటున్నారు. ఈ దందా నిరాటంకంగా సాగుతున్నప్పటికీ,అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు సీతారామ ప్రాజెక్టు మట్టి మాఫియా రెచ్చిపోతోందని స్థానికులు మండిపడుతున్నారు. నిత్యం ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలవుతున్నా పట్టింపు లేకపోవడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీగా ప్రాణనష్టం సంభవిస్తే కానీ అధికారులు స్పందించరా,అంటూ స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని నల్లబండబోడు, అనంతరం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాజ్యసభ సీట్లను చోరీ చేసే స్థాయికి చేరిన బిజెపి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్**

**జూలూరుపాడు: జూన్ 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**



బీజేపీ మొన్నటి వరకు ఓట్ల చోరీ, ఇప్పుడు ఏకంగా రాజ్యసభ సీట్లను కూడా చోరీచేసే స్థాయికి చేరుకుందని, కాంగ్రెస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ అన్నారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించడాని ఖండించినారు. దీన్ని ప్రజాస్వామ్య వ్యవస్థ పై జరిగిన తీవ్రమైన దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే ప్రజాస్వామ్యం విలువలను కాలరాస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే ,చర్యలకు పాల్పడుతున్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్రలో వరసగా కొనసాగిస్తుందన్నారు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఘటన బిజెపి రాజకీయ కుట్రలకు పరాకాష్టగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ అంశాలపై బిజెపి ఎన్నికల కమిషన్ పై కాంగ్రెస్ పార్టీ న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తుందని, తక్షణమే మీనాక్షి నటరాజాన్ నామినేషన్ను వెనక్కు తీసుకోవాలని మంగీలాల్ నాయక్ డిమాండ్ చేశారు. బిజెపి పలుకుట్రలు పండిన చేసేది ఏం లేదంటూ తెలియపరిచారు.

## హెడ్ కానిస్టేబుల్ అవిరేని యాదగిరికి ఎస్పీ ప్రశంస



**చౌటుప్పల్, జూన్ 11 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల మండల కేంద్రంలోని కృష్ణానగర్ కి చెందిన హెడ్ కానిస్టేబుల్ అవిరేని యాదగిరి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా గురువారం ప్రశంస పొందారు. గత రెండు నెలలుగా భువనగిరి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అవిరేని యాదగిరి గత రెండు మాసాలుగా జిల్లా కేంద్రంలో జరిగిన నాలుగు హత్య కేసులను ఛేదించడంలో కీలక భూమిక పోషించారు. రూరల్ సీఐ ఎన్ చంద్రబాబు కు సహకరించి కేసులు గుర్తించడంలో కీలక పాత్ర వహించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన క్రైమ్ మీటింగ్లో జిల్లా పోలీస్ అధికారుల సమక్షంలో ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా ఆయన ప్రశంసలు పొంది రివార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పోలీస్ అధికారులు అభినందించారు.

## ప్రభుత్వ భూమిపై మున్సిపల్ చైర్మన్ భర్త కన్ను

**తన పాలంలో రోడ్డు వేశారనే సాకు చూపుతూ కలెక్టర్ దరఖాస్తు**

**వనపర్తి : జూన్ 12, (తెలంగాణ వాణి ప్రతినిధి )**



: లోపాయి కారి ఒప్పందాలతో ప్రభుత్వ భూములు కట్టబెడతామంటే వనపర్తి ప్రజలు ఒప్పుకోరు, అది కూడా చైర్మన్ భర్తకు అంటే అస్సలు ఒప్పుకోము,పక్కా వ్యాపార పంథాలో వెళ్తున్న ప్రజాప్రతినిధులు, ఎక్కడ లాభం ఉంటే అక్కడ వాలుతున్న ప్రజాప్రతినిధులు, అధికారం ఉంటే ప్రజలకు సేవ చేయాలి కానీ ఆక్రమణలు చేయకూడదు అని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా నాయకులు అరోపించారు. గురువారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాట్లాడుతూ చిట్యాల డబల్ బెడ్ రూమ్ పక్కన రోడ్డు వేసినప్పుడు చట్ట ప్రకారం అక్కడున్న భూములకు దారి వెళ్లాలని నిర్ణయం ప్రకారం ఒక వ్యాపారి రోడ్డు వేయడానికి ఒప్పుకుని. త్యాగం చేశానని గొప్పలు చెప్పుకొని చిట్యాల డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న ప్రజలచే సన్మానం చేయించుకున్నాడు. ఇప్పుడు తన భార్య చైర్మన్ అయిన తర్వాత అధికారం వచ్చిందని ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఆ వ్యాపారి. తన పొలంలో రోడ్డు వేశారనే సాకు చూపుతూ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న భూమిని కావాలని దరఖాస్తు చేసు కున్నాడు. అతనికి కట్టబెట్టలని ప్రయత్నిస్తే డబ్బులు చేతులు మారాయని అర్థం. దీనిలో ఎవరెవ రికి ఎంత బాగశీ ఉందో ప్రజలకు చెప్పాలి. దీనిపై వనపర్తి ప్రజల ఆగ్రహం చవిచూడక తప్పదు. ఇప్పుడు ప్రాసెస్ లో ఉన్న ఈ వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూ... ఎంత దూరమైనా మేము తీసుకెళ్తామని. చట్టరీత్యా ఇది నేరమని ప్రజలకు ఏ సంకేతం ఇస్తారని అఖిలపక్ష ఐక్యవేదిక ప్రశ్నిస్తుంది. వెంటనే ఈ నిర్ణయాన్ని మార్చుకొని ప్రజలకు సేవ చేయాలని లేనిచో అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, రవి, రాంబాబు, శివకుమార్, రాములు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనే లక్ష్యం

- నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి
- గంజాయి హాట్‌స్పాట్లపై ప్రత్యేక నిఘా
- నేర నియంత్రణలో రాజీపడొద్దు పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్

**ములుగు, జూన్11 (తెలంగాణ వాణి)**
ములుగు జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రధానంగా గంజాయి అక్రమ రవాణా,మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలన మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణపై ఎస్పి చర్చించారు. గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయిలో బలమైన సమాచార వ్యవస్థ (ఇన్ఫార్మర్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని, గంజాయి సరఫరా గొలుసును (సప్లై చైన్) పూర్తిగా ఛేదించేలా ప్రత్యేక చర్యలు



చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి గ్రామంలో గంజాయి సంబంధిత సమాచారాన్ని సేకరించేందుకు సమాచారశీ అందించే సరి అయిన వ్యక్తులను గుర్తించి, వారి ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా వాహనాల తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణాను అడ్డుకోవాలని, యువత గంజాయి వినియోగానికి అలవాటు పడుతున్న ప్రాంతాలను (హాట్‌స్పాట్స్) గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ములుగు జిల్లా పోలీసు శాఖ యొక్క అంతిమ లక్ష్యం గంజాయి నిర్మూలనతో పాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమేనని స్పష్టం చేశారు. ఇవే కాకుండా సమావేశంలో అక్రమ మద్యం(ఐడీ లిక్కర్),బ్లాక్ జాగరీ(నల్ల బెల్లం)తయారీ మరియు రవాణా నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగతిన విచారణ పూర్తి చేయడం, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై కూడా సమీక్ష నిర్వహించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. మాదకద్రవ్యాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సహకరించాలని, సమాచారం అందించిన వారికీ ప్రభుత్వం తరపున నగదు బహుమతి తో పాటు వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు రానున్నది వర్షాకాలం అయినందున తగు విధమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలి

- పంటల మార్పిడి,సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**ములుగు,జూన్11(తెలంగాణ వాణి):**
రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలని, పంటల మార్పిడి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరావుపేటలోని ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల మార్పిడి విధానం,నూతన వంగడాల వినియోగం,ఎరువుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులు,సేంద్రియ వ్యవసాయం,ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం,తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు విధానాలు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సాగులో అధిక రసాయనాలు ఉపయోగిస్తే అనేక అనర్థాలకు దారి తీస్తుంది సేంద్రియ వ్యవసాయాలతో ఆరోగ్యకర జీవనం సాధ్యపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతు రుణమాఫీ ద్వారా రూ.21 వేల కోట్లను విడుదల చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు.రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్






అందిస్తున్నామని, రైతుల పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. జిల్లాలో తొలి దశలో ప్రారంభమైన ఆయిల్ పామ్ సాగు ప్రస్తుతం వేలాది ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం అందించే పంటగా రైతులు దీనిని స్వీకరించాలని సూచించారు. పోడు, బీడు భూముల్లో కూడా ఆయిల్ పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలను సాగు చేసి ఆదాయం పెంచుకోవాలని కోరారు వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విత్తనాలు, ఎరువులు,పంట కొనుగోలు వంటి అంశాల్లో ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు వ్యవసాయ ఉత్తమ రైతులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సన్మానించి అభినందించారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.



## క్రీడల్లో ప్రతిభ వెలికితీతకు కొల్లూరి భరత్ ప్రత్యేక చొరవ

**తెల్లాపూర్ జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో తెల్లాపూర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జూన్ 15 నుంచి జూలై 15 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక స్పోర్ట్స్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొల్లూరి భరత్ పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో బ్యాడ్మింటన్, క్రికెట్, ఫుట్‌బాల్, స్కేటింగ్ విభాగాల్లో నిపుణులైన, ఉత్తీర్ణత సాధించిన కోచ్‌ల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. 5 నుంచి 21 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఈ శిక్షణ అందుబాటులో ఉంటుందని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు



పెంపొందుతాయని కొల్లూరి భరత్ అన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు .జూన్ 12లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392246517 నంబర్‌ను సంప్రదించాలని కొల్లూరి భరత్ కోరారు. స్థానికంగా విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం అభినందనీయమని పలువురు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమిపూజ

- ఆరు గ్రామ సంఘాలకు సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం
- మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి సీతక్క

**ములుగు, జూన్ 11 (తెలంగాణ వాణి):**
గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, మహిళా సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని ఆరు మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమాంజలి, కిరణాంజలి, ప్రేమాంజలి, కమలాంజలి, పుష్పాంజలి, గీతాంజలి గ్రామ సంఘాలకు చెందిన సమాఖ్య భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు,



పొదుపు-రుణాల నిర్వహణ, జీవనోపాధి కార్యకలాపాలకు శాశ్వత కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింతగా ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

## సప్లమెంటరీలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత

**నాగిరెడ్డిపేట జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలల ఇటీవల వెలువడిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు . ప్రథమ సంవత్సరం విద్యార్థులు 68 మంది హాజరు కాగా అందులో 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 16 మంది పరీక్షకు హాజరు కాగా 16 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు . ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించగా , ప్రథమ సంవత్సరం విద్యార్థులు 91శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు .



## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి

**తెల్లాపూర్ జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్ - ఉస్మాన్ నగర్ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రాఘవ నిర్మాణ సహకారంతో ఉస్మాన్‌నగర్ సర్కిల్ సమీపంలో రహదారిపై ఏర్పడిన గుంతల మరమ్మత్తు పనులను ఆయన ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే గుర్తించి, సంబంధిత వర్గాల సహకారంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ప్రభాకర్ రెడ్డి నాయకత్వానికి నిదర్శ నమని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారులను సురక్షితంగా మార్చేం దుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి చొరవను అభినందించారు.

## రేణిగుంటలో బడిబాట కార్యక్రమం




**రాజపేట, జూన్ 11 (తెలంగాణ వాణి)**
మండలంలోని రేణిగుంట గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట, బడిబాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కర్రే వెంకటేష్ ఉపసర్పంచ్ బోళ్ల హర్షవర్ధన్ రెడ్డి వార్డు సభ్యులు కళ్యాణి ఉపేందర్ మల్లేశం సెక్రెటరీ వెంకట్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మయూరి అంగన్వాడీ టీచర్లు దేవిక జ్యోతి ఆశా కార్యకర్తలు గ్రామస్తులు మధు భాస్కర్ స్కూల్ పిల్లలు వీళ్ళందరితో గ్రామంలోని ప్రధాన రహదారుల్లోర్యాలీ నిర్వహిస్తూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.

## మర్రుర్ చెరువు మరమ్మతు పనులకు శంకుస్థాపన

**32 లక్షలతో శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్**



**నకిరేకల్ : జూన్ 11 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ మండలం మర్రుర్ గ్రామంలో రూ. 32 లక్షల వ్యయంతో చేపడుతున్న చెరువు నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం గురువారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. చెరువు మరమ్మతులతో రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడే వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## ఎన్సిసి బెటాలియన్ యోగా శిక్షణ

**ఎల్ బి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ**



**హనుమకొండ జూన్ 11 (తెలంగాణ వాణి టౌన్)**
స్థానిక లాల్ బహదూర్ కళాశాల ఎన్సిసి 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో "యోగ శిక్షణ "కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు ప్రారంభించారు. ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తు యోగాసనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడం కోసం పది రోజుల ముందు నుండి ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మన పూర్వీకులు అందించిన గొప్ప మానవ జీవన క్రియలు యోగాసనాలు అని మనిషి యొక్క ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచడమే కాకుండా ఎంతో మేధాశక్తిని పొందడానికి యోగాసనాలు బ్రహ్మవరం లాంటి అని ప్రతి ఒక్కరు యోగాసనాలు నిత్యం చేయాలని మన పూర్వీకుల అందించిన ఈ యోగ సంపదను ఐక్యరాజ్యసమితి గుర్తించి 21 జూన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం భారతీయుల యొక్క ఘన కీర్తిని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని మెరుగు పట్టుకోడానికి మరియు పటిష్టపరుచుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్సిసి క్యాడేట్స్ కు తెలిపారు. అన్ని ఆసనాలు వేసి శిక్షణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ సదానందం మరియు ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు. ఎన్సిసి మోటివేషనల్ ప్రాంగణంలో ఈ శిక్షణ ప్రారంభమైంది పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై ఎస్ఎస్ రామదురై, లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే ఆజ్ఞ మేరకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశాం అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి

**-పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల,జూన్ 11 (తెలంగాణ వాణి):**
జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలారా.. ఇకనైనా మారండి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- రసాయన ఎరువులను వాడకండి
- ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లండి
- రాబోయే రెండేళ్లలో నా ఎంపీ సెగ్మెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను సేంద్రీయ సాగువైపు మళ్లిస్తా
- జమ్మికుంట కేవీకేలో 'ప్రకృ తి వ్యవసాయంపై రైతుల సమ్మేళనంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**జమ్మికుంట, జూన్ 11 (తెలంగాణ వాణి)**
రసాయన ఎరువుల ద్వారా పండిస్తున్న పంటలను కొని తినడమంటే పైసలిచ్చి రోగాలను కొని తెచ్చుకోవడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రైతులంతా రసాయ న ఎరువుల వాడకాన్ని విడనాడి ప్రక్రుతి వ్యవసా యంపై ద్రుష్టి సారించాలని కోరారు.ప్రక్రుతి వ్యవసాయం ద్వారా వచ్చే పంటకు మద్దతు ధర రాదనే బాధ అక్కర్లేద న్నారు.సేంద్రీయ వ్యవసాయం చేసిన రైతులు కోటీశ్వరులు అయ్యే అవకాశముందన్నా రు.కోటి మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవు మళ్లించడమే ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయమన్నారు.మోదీ 4400 రోజుల పాలన పూర్తి నేపథ్యంలో ఆయన స్పూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని క్రుషి విజార్ఘున కేంద్రంలో 'ప్రకృతి వ్యవసా యంపై రైతుల సమ్మేళనం" కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా వ్యవ సాయ అధికారి భాగ్యలక్ష్మి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శత్రు నాయక్,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కేవీకే వ్యవస్థాపక సభ్యులు విజయపాల్ రెడ్డి,సీనియర్ సైంటిస్టు వెంకటేశ్వర్ రావు, కిసాన్ మోర్చా నాయకులు మహిపాల్ రెడ్డి,క్రిష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ ను,ఎగ్జిబిషన్ ను పరిశీలించా రు.భూమి పూజ చేశారు. మొక్క నాటారు.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలను అడిగి తెలు సుకున్నారు.ప్రకృతి వ్యవ సాయాన్ని పెంపొందించేంద రుకు క్రుషి విజార్ఘున కేంద్రం చేస్తున్న క్రుషిపై ఆరా తీశారు. అనంతరం బండి సంజయ్ ప్రసంగించారు.
గోమాత,భూమాత, భరత మాత నినాదంతో మూడేళ్ల పాటు 6 వేల 18 మంది రైతులతో 19 గ్రామాల్లో 10 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ,రాబోయే రోజుల్లో 50 వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్న జమ్మికుంట క్రుషి విజార్ఘున కేంద్రం నిర్వాహకు లను,సిబ్బందిని మనస్పూ ర్తిగా అభినందిస్తున్నా.ఈ దేశంలో కోటి మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లిస్తానని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు స్పూర్తితో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రాబోయే రెండేళ్లలో 25 వేల మంది రైతులను ప్రక్రుతి వ్యవసాయం వైపు మళ్లిస్తా.జమ్మికుంట కేవీకే ఆ దిశగా చర్యలు తీసుకోవాల న్నారు.రసాయన ఎరువుల తో వ్యవసాయం చేస్తూ అధిక పంట పండిస్తూ రోగాలు కొని తెచ్చుకుంటున్నాం. ఉజ్బెకి స్తాన్ వంటి దేశం రసాయ నాలు వాడటంవల్ల సర్వనా శనమైంది.దేశానికి అన్న పూర్ణగా విలసిల్లిన పంజాబ్ లో రసాయన ఎరువుల వాడకం ఎక్కువ కావడంవల్ల క్యాన్సర్ రోగులు ఎక్కువ య్యారు.క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేక ట్రైన్ వెళుతు న్న ద్రుశ్యాలు అత్యంత బాధాకరమన్నారు. గోమాతనే ఉదాహరణకు తీసుకోండి.రోజూ పాలు ఇస్తోంది.దానికి సరైన మేత, విశ్రాంతి ఇవ్వకుండా,కేవలం ఎక్కువ పాలు కావాలని బలవంతం చేస్తూ ఇంజక్షన్స్ ఇస్తే ఏమవుతుంది? కొంత కాలం ఎక్కువ పాలిస్తుంది. తరువాత అది బలహీనపడి పోతుంది.పాల విషపూరితమ వుతాయి.గోమాత పరిస్థితి విషమం అవుతుంది.అదే పరిస్థితి వ్యవసాయ భూమికి కూడా వర్తిస్తుంది.గడ్డి మందు తాగితే చనిపోతాం.అలాంటి మందును వ్యవసాయానికి వినియోగించడం ఎంత వరకు కరెక్టో ఆలోచించండి.ఇకనైనా మనం మారకపోతే భావితరా లు మనల్ని క్షమించబోవని ఇప్పుడు మార్కెట్ లో ఏ వస్తువు కొనాలన్నా భయమే స్తోంది.బియ్యం,పప్పు,నూనె మొదలు పండ్ల దాకా అన్నీ కెమికల్స్.మామిడి పండు మార్కెట్ లో కొని తినడ మంటే పైసలిచ్చి రోగాన్ని కొని తెచ్చుకున్నట్లే తయారైంది. హైదరాబాద్ లో మామిడి కాయ తినడంవల్ల ఇద్దరు చనిపోయారు.గత 25 ఏళ్లుగా నాకు జ్వరం దగ్గు లేదు.కానీ హైదరాబాద్ లో పాలు తాగడంవల్ల పాయిజనై 5 రోజులపాటు బెడ్ కే పరి మితం కావాల్సి వచ్చింది. ఇలాంటి వ్యవసాయం మనకు అవసరమా? సమాజంలో రోగాలకు కారకులం మనమే. నివారణ చేయాల్సిన బాధ్యత మనదే.అందుకే నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో "రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించి,ప్రకృతి/సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంతో ముందుకు సాగుతోంది. దేశాన్ని "నేచరల్ ఫార్మింగ్ హబ్ "గా తీర్చిదిద్దేందుకు క్రుషి చేస్తోంది.ప్రత్యేక మిషన్ ను ఏర్పాటు చేశారు.2015 లో పరంపరాగత్ కృషి వికాస్ యోజన వంటి పథకాలను ప్రవేశపెట్టారు.జాతీయ ప్రకృతి వ్యవసాయ జాతీయ మిషన్ కు గతేడాది బడ్జెట్ లో ఏకంగా 2 వేల 481 కోట్ల రూపాయలను కేటాయించి నం.దేశవ్యాప్తంగా 38,043 సేంద్రీయ వ్యవసాయ క్లస్టర్లు ఏర్పాటు చేసినం.కోటి మంది రైతులతో ప్రకృతి వ్యవసా యం చేయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నం.ప్రకృతి వ్యవ సాయం చేసే రైతులకు ఏటా ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున రెండేళ్ల పాటు ప్రోత్సాహక సహాయం అందిస్తున్నం.జీవామృతం, బీజామృతం తయారీపై రైతులకు నిరంతరం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. ఫలితంగా ఇప్పటికే 20 లక్షల మందికిపైగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ పొందారు.
అందుకే తెలంగాణలోని రైతాంగాన్ని నేను కోరేదొక్కటే. ఇకనైనా రసాయన ఎరువుల ను విడనాడండి.ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లండి. మద్దతు ధర రాదనే విషయా న్ని పక్కనపెట్టండి.కోటీశ్వరు లు అయ్యే అవకాశముంది. సేంద్రీయ వ్యవసాయ పంటల ను కొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం.మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టి 4,400 రోజులైంది.ఈ సందర్భంగా ప్రక్రుతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రజలంతా ప్రక్రుతి వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు కొనడానికి సిద్ధంగా ఉన్నారు. రైతులంతా ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగా సేంద్రీయ పంటలు సాగు చేయాలని కోరుతున్నా. అట్లాగే ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై సోలార్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## నేడు రాంసాగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**కొమురవెల్లి, జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ రాంసాగర్ ప్రకటించింది. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారు. అలాగే కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ ఏసీ రెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొననున్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## జర్నలిస్టు దోసపాటి సత్యనారాయణకు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**నకిరేకల్, జూన్ 11 (తెలంగాణ వాణి)**
నల్లగొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు దోసపాటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయనకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం గురువారం నివాళులర్పించారు. సత్యనారాయణ మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన వేముల వీరేశం, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని దోసపాటి సత్యనారాయణకు నివాళు లర్పించారు

## బడిబాట కార్యక్రమం



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 11:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో గురువారం రోజున ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు . ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి విద్యార్థి వద్దకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే కలిగే ప్రయోజనాలు లాభాల గురించి తెలిపారు . ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన మెరుగైన నైపుణ్యాలను కలిగిన ఉపాధ్యాయులు విద్యను బోధిస్తారని అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం , దుస్తులు మెరుగైన విద్యను అందించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలాగా తుడుంటామని ప్రధానోపాధ్యాయురాలు అనసూయ తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో తల్లిదండ్రులు , విద్యార్థులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

## గాంధారి మినీ స్టేడియానికి రూ.3.50 కోట్ల మంజూరు

**ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో చిరకాల కల సాకారం**



**ఎల్లారెడ్డి, జూన్ 11 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండల ప్రజలు, యువత, క్రీడాకారుల చిరకాల కోరిక అయిన మినీ స్టేడియం నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరవడంతో పాటు అవసరమైన అన్ని అనుమతులు లభించాయి.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి ఫలితంగా స్టేడియం నిర్మాణానికి తుది అనుమతులు రావడంతో త్వరలోనే భూమిపూజ చేసి పనులు ప్రారంభించనున్నారు.ఈ మినీ స్టేడియం ద్వారా గాంధారి యువతకు మెరుగైన క్రీడా వసతులు అందుబాటులోకి రావడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు అవకాశం కలుగనుంది. స్టేడియం మంజూరుతో గాంధారి ప్రజలు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గాంధారి అభివృద్ధిలో మినీ స్టేడియం నిర్మాణం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 11:( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగిరెడ్డి పేట మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు గురువారం రోజున ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మూడు గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు . 6 గురి లబ్ధిదారుల రూ,,4,24,500/- చెక్కుల రూపంలో గ్రామాల సర్పంచులు నాయకులు ద్వారా చేశారు . స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా అనిపిస్తుంది అన్నారు .

## హైన దాడిలో లేగదుడ మృతి

**బాధిత రైతును ఆదుకోవాలని ఆదుకోవాలని తోటి రైతులు**



**చిగురుమామిడి జూన్ 11 (తెలంగాణ వాణి విలేఖరి)**
కరీంనగర్ జిల్లా మండలం, గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య సుందరగిరి గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లీగ దూడపై గురువారం తెల్లవారుజామున హైన దాడి చేసి చంపినట్లు బాధిత రైతు ఎల్లయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమాచారాన్ని ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అనంత రాములు సంఘటన స్థలానికి చేరుకొని మృతిచెందిన లేగదుడను పరిశీలించి రైతును ఓదార్చారు. వ్యవసాయ పొలం వద్ద పశు వులను చాలా జాగ్రత్తగా సెక్యూరిటీ గల షెడ్డులో కట్టేసుకోవాలని, ఈ ప్రాంతంలో హైనా దాడులు పెరుగుతున్నాయని రైతులకు సూచించారు. దాదాపు 15వేల రూపాయల విలువగల రెండు సంవత్సరాల లేగ దూడ మృత్యువాత పడడంతో తాను తీవ్రంగా నష్టపోయానని తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు. బాధిత పేద రైతుకు ప్రభుత్వం 20వేల రూపాయల పరిహారాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.

## డ్రైనేజీ సమస్యలపై అధికారులతో పరిశీలన



**రామకృష్ణాపూర్, జూన్ 11 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి అధికారులతో కలిసి పరిశీలించారు. సింగరేణి జీఎం రాధాకృష్ణ సూచనల మేరకు మున్సిపాలిటీ, సింగరేణి అధికారులు డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించి, నీటి నిల్వలు లేకుండా చైన్ జేసీబీతో వెంటనే శుభ్రపరిచే చర్యలపై చర్చించారు. త్వరలో సింగరేణి మున్సిపాలిటీ సంయుక్తంగా సైడ్ డ్రైనేజీ పనులు చేపడతామని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రతి వార్డును సందర్శిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతి ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ అశృత్, సింగరేణి ఇంజనీర్ రాజిరెడ్డి,బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పరిశీలించిన సీఈ సత్యనారాయణ.



**అక్కన్నపేట, జూన్ 11(తెలంగాణ వాణి ఆర్ సి)**
అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో ఉన్న రేగొండ పంప్‌హౌస్‌ను ప్రాజెక్టు నూతన చీఫ్ ఇంజనీర్ (సీఈ) సత్యనారాయణసందర్శించారు. ఈ సందర్భంగా పంప్‌హౌస్‌లోకొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పనుల ప్రగతిని ప్రొజెక్టర్ ద్వారాతెలుసుకున్న సీఈ, ఇప్పటివరకు పూర్తైన పనులు, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలాచర్యలుతీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఇ సుమితి దేవి, ఈఈ రాములు నాయక్, డీఈఈ రఫీ, నంద, రూపులా నాయక్, చైతన్య, గాయత్రి, ప్రాజెక్టు సూపర్వైజర్ పిట్టల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా కృషి చేస్తా

**అప్రమత్తమైన మేయర్ మూడ్ గణేష్**



**కొత్తగూడెం, జూన్ 11 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా కృషి చేస్తానని మేయర్ మూడ్ గణేష్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన తాగునీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డీఈ, ఏఈ, వాటర్ సప్లై సిబ్బందితో మాట్లాడిన మేయర్, వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి మంచి నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకువాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. అంతేగాక "నేను మళ్లీ వచ్చి పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తాను" అని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డి ఈ నరేష్ రెడ్డి , ఏ ఈ శ్రీకాంత్ గ,వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

## శాతవాహన ప్రి డిగ్రీ ఎంట్రన్స్ సప్లీమెంటరీ పరీక్షల రుసుము విడుదల




**కరీంనగర్ టౌన్:జూన్ 11 (తెలంగాణ వాణి)**
శాతవా హన విశ్వవిద్యాలయంలో ప్రీ డిగ్రీ కొరకు ప్రవేశాల కొరకు 1&2 వ సంవత్సర విద్యార్థులు సప్లిమెంటరీ ఎంట్రన్స్ (ప్రవేశ) పరీక్షల కొరకు రుసుమును నిర్ధారించడం జరిగింది,పరీక్షలు జూన్ /జూలై నెలలో జరుగుతాయని తెలియజేశారు. పరీక్ష రుసుము ఆఖరి తేదీ 17 జూన్ –2026 గా నిర్ణయిం చారు. అభ్యర్థులు ఆయా కళాశాలలో ఫీజు చెల్లించవ లసిందిగా తెలియజేశారు. ఇతర వివరాలకు యూనివర్సి టీ వెబ్సైట్లో చూడవలసిందిగా లేదా ఆయా కళాశాలలో సంప్రదించవలసిందిగా శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షలు నియంత్రణ అధికారి డి.సురేష్ కుమార్ తెలిపారు.

# ప్రీ-ప్రైమరీ విద్య అంగన్వాడీల్లోనే అమలు చేయాలి: సీఐటీయూ

**కొత్తగూడెం, జూన్ 11 (తెలంగాణ వాణి)**
ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల ద్వారానే అమలు చేసి, పీఎం శ్రీ పథకం నిధులను అంగన్వాడీలకే కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె. బ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి, కార్యదర్శి జి పద్మ మాట్లాడారు. పీఎం శ్రీ పేరుతో అంగన్వాడీ కేంద్రాల నుంచి చిన్నారులను ప్రాథమిక పాఠశాలలకు తరలించడం వల్ల ఐసీడీఎస్ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీల ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, టీకాలు వంటి సౌకర్యాలు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఐసీడీఎస్‌ను బలోపేతం చేసి నిధులు






పెంచాలని, పేదలకు మెరుగైన పౌష్టికాహారం అందించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం వినతిపత్రాలు, నిరసన దీక్షలు, ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో అంగన్వాడి జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు మైపా విజయ శీల, వీరభద్రమ్మ, పాయం రాధాకుమారి, మరియా, సారమ్మ, సోనా, హేమలత, అచ్చమ్మ, జ్యోతి, కృష్ణవేణి, సావిత్రి, జానకమ్మ, సృజన, దేవేంద్ర, శైలజ అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యంతో కార్మికులకు ఇబ్బందులు: ఏఐటీయూసీ

**కొత్తగూడెం, జూన్ 11 (తెలంగాణ వాణి)**
సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం కారణంగా కార్మికులు, వారి కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరోపించారు. గురువారం శేషగిరి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి మాట్లాడారు. మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పు, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను తొలగింపు, ఇంటి స్థలాల కేటాయింపు వంటి సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ల నియామకాలను రాజకీయ



కారణాలతో ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త కోల్ బ్లాకుల కేటాయింపు, కొత్త గనుల ప్రారంభం, ఉద్యోగ అవకాశాల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్లు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, నాగయ్య, నితిన్, పిట్ కార్యదర్శులు ఎం ఆర్ కే ప్రసాద్, కమల్, రమేష్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# కోనేరు కోనప్ప నిత్యాన్నదానానికి శ్రీకారం

- జూన్ 12న అన్నదాన సత్రం ప్రారంభోత్సవం
- సేవే లక్ష్యంగా ఆరు సంవత్సరాలు..ఏడవ సంవత్సరంలోకి అడుగులు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 11 (తెలంగాణ వాణి):**
ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మహాదానంగా భావించే భారతీయ సంస్కృతిలో, నిరుపేదలు, వృద్ధులు, ప్రయాణికులు, అవసరంలో ఉన్న వారికి నిత్యం భోజనం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న కోనేరు కోనప్ప అన్నదాన సత్రం మరో మైలురాయిని చేరుకుంది. సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకుని ప్రారంభమైన ఈ అన్నదాన సత్రం విజయవంతంగా ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుని, జూన్ 12న ఏడవ సంవత్సరంలోకి అడుగుపెట్టనుంది. గత ఆరు సంవత్సరాలుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రజల మన్ననలు పొందుతోంది. ఆకలితో ఉన్న వారికి ఆత్మీయంగా భోజనం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు అండగా నిలుస్తోంది. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటం విశేషం.

**-వేలాది మందికి అన్నదానం**
అన్నదాన సత్రం ప్రారంభమైన నాటి నుంచి వేలాది మంది పేదలు, వృద్ధులు, అనాథలు, కూలీలు, ప్రయాణికులు ఇక్కడ భోజనం చేసి లబ్ధి పొందారు. ప్రతిరోజూ నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ఆకలి బాధను తీర్చడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు ముందుకు సాగుతున్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమానంగా భోజనం అందించడం ఈ సత్రం ప్రత్యేకతగా నిలిచింది.

**-సేవే లక్ష్యంగా ముందుకు**
కోనేరు కోనప్ప అన్నదాన సత్రం కేవలం భోజనం పెట్టే



కార్యక్రమం మాత్రమే కాకుండా మానవతా విలువలను చాటిచెప్పే ఉద్యమంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సేవా కార్యక్రమాలను ఆపకుండా ముందుకు తీసుకెళ్లడం నిర్వాహకుల అంకితభావానికి నిదర్శనమని అభిప్రాయపడుతున్నారు.

**-జూన్ 12న ప్రత్యేక కార్యక్రమాలు**
ఏడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 12న ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దాతలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, స్థానిక ప్రముఖులు పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

**-ప్రజల ఆకాంక్ష**
ఆరు సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ మహత్తర సేవా కార్యక్రమం భవిష్యత్తులో మరింత విస్తరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. సమాజంలో ఆకలితో బాధపడే వారికి అండగా నిలుస్తూ మరెన్నో సంవత్సరాలు విజయవంతంగా కొనసాగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. సేవా దృక్పథంతో





ముందుకు సాగుతున్న కోనేరు కోనప్ప అన్నదాన సత్రం మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆకలి తీర్చడం ద్వారా మానవత్వాన్ని చాటిచెబుతున్న కోనేరు కోనప్ప అన్నదాన సత్రం ఆరు సంవత్సరాల విజయగాథను పూర్తి చేసుకుని ఏడవ సంవత్సరంలోకి అడుగుపెడుతుండటం సేవా రంగంలో ఒక విశిష్ట ఘట్టంగా నిలిచింది. ప్రజల సహకారం, దాతల మద్దతుతో ఈ సేవా యజ్ఞం మరింత విజయవంతంగా కొనసాగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: జంగా రాఘవరెడ్డి

**హనుమకొండ, జూన్ 11 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్):**
రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతును ఆర్థికంగా బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా--సాంకేతిక సదస్సులో మంత్రి సీతక్కతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతులకు అధిక ఆదాయం అందించే పంటగా



మారుతోందని, ప్రభుత్వం మొక్కల సరఫరా, సాంకేతిక సహాయం, ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. రైతులు పండించిన ఆయిల్ పామ్ పంట కొనుగోలుకు పూర్తి స్థాయి వ్యవస్థ అందుబాటులో ఉందని చెప్పారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ పద్ధతులు, యాంత్రీకరణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల ఆదాయం పెంపు కోసం ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అడ్డగోలు ఫీజులకు అడ్డుకట్ట వేయాలి: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

**హుజూర్‌నగర్, జూన్ 11 (తెలంగాణ వాణి):**
హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులకు అడ్డుకట్ట వేయాలని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంఈఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ మాట్లాడుతూ, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు, యూనిఫాం, షూస్, ఐడీ కార్డులు, టైలు, పుస్తకాల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించిన సెలవులను పాటించకుండా రెండో శనివారం కూడా పాఠశాలలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలని, ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని, అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని, అగ్నిప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, ఆట స్థలాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ




ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు నకినబోయిన శంకర్, రామాల అనిల్, గొబ్బి రాము, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి లోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి వేడుకలు

**మందమర్రి, జూన్ 11 (తెలంగాణ వాణి విలేకరి):**
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతిని గురువారం మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత ఎస్అండ్‌పీసీ ఉద్యోగి రాజేష్ పీవీ హాల్, రాణి పీవీ హాల్ దంపతులు తమ నివాసంలో బిస్మిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయడం కోసం మహనీయుల జయంతులు, వర్ధంతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రామ్ ప్రసాద్ బిస్మిల్ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన కాకోరి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే ఆయన గొప్ప కవి, విప్లవకారుడిగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో విశేష సేవలందించి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. యువత బిస్మిల్ వంటి దేశభక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## అప్పుడు భూములు విక్రయించి ఇప్పుడు తిరగబడుతున్నారు

- రూ.57 లక్షలతో 1.37 ఎకరాలను కొనుగోలు
- విక్రయించిన భూమిపైన వివాదం సృష్టిస్తున్నారు.



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 11 (తెలంగాణ వాణి)**
మండలంలోని సాటివారిగూడెం గ్రామానికి చెందిన వజ్జాపాపమ్మ నుంచి సర్వే నంబర్ 53/1లో ఎకరం 37 గుంటల భూమిని రూ.57 లక్షలతో కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ఆరు నెలల అనంతరం భూమిపై వివాదాన్ని సృష్టించి ఆ భూమిని మాకు తిరిగి ఇచ్చేందుకు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాధితులు గుగులోత్ విష్ణు, వర్సా లక్ష్మయ్య, మనోహర్, నీరజ, ప్రేమేందర్, రేవంత్ లు విలేఖరులతో మాట్లాడుతూ 2016లో భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, క్రయ విక్రయాలకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. లావాదేవీలకు సంబంధించిన ఆన్లైన్ ట్రాన్సక్షన్ రూ.20 లక్షలు వరకు చేశామని, రూ.87 లక్షలు నగదు రూపంలో చెల్లించామని, వీటికి సంబంధించిన పూర్తి వివరాలు తమ వద్ద ఉన్నాయని, కావాలనే దురుద్దేశంతో తాము కొనుగోలు చేసిన భూమిని రాకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హైకోర్టును వెళ్లడం కూడా జరిగిందని, భూమిని విక్రయించిన వారు కోర్టు వాయిదాలకు రాకపోవడంతో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని చెప్పారు. ఇటీవల కోర్టు నుండి ఆదేశాలు రావడంతో తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం కోసం చదును చేసుకోవడానికి వెళ్లగా భూమి అమ్మిన వజ్జా పాపమ్మ, భాస్కర్, చందు, ఆ భూమికి ఎటువంటి సంబంధం లేని మరో వ్యక్తి కోలా కుమార్ అనే విలేఖరి అక్కడికి వచ్చి తమను అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ విషయమై లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు

## బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని కలిసినవిట్టల్




**ఆదిలాబాద్, జూన్ : 11 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదిలాబాద్ సెలక్షన్ గ్రేట్ సెక్రటరీగా పదోన్నతి పొందిన విట్టల్ ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి, తదుపరి వారి సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా విట్టల్ ని శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో డిఎంఓ గజానంద్, మార్కెట్ కమిటీ యూనియన్ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఆజామలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రేకొండకు నేడు బండి సంజయ్ రాక



**చిగురుమామిడి జూన్ 11 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలో ని, జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రానున్నారని, బిజెపి మండల అధ్యక్షుడు పోలోజ్ సంతోష్ కుమార్ తెలిపాడు. ప్రధాని మోదీ 12 సంవత్సరాల సేవాస్ఫూర్తితో, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేపట్టిన మనబడి మన బాధ్యత కార్యక్రమంలో పాలుపంచుకుందాం, ప్రభుత్వ బడులను శుభ్రం చేద్దాం, బడికి దూరమైన విద్యార్థులను బడిలో చేర్పిద్దాం అనే నినాదంతో, బండి సంజయ్ రానున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించుకోవడానికి చేయి చేయి కలుపుదాము, గ్రామస్తులు,నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు తెలియజేశారు.

## 58వ డివిజన్‌లో ప్రజా పాలన కార్యక్రమం

### సీజనల్ వ్యాధులపై అవగాహన, ఇందిరమ్మ చీరల పంపిణీ

**కొత్తగూడెం, జూన్ 11 (తెలంగాణ వాణి)**



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్ లో కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ బస్తీలోని వినాయక మిత్రమండలి గణేష్ మండపం వద్ద "ప్రజా పాలన - పట్టణ ప్రగతి" కార్యక్రమం ఘనంగా జరిగింది. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. పట్టణ ప్రగతిలో భాగంగా 58వ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం పనులపై సమీక్షించి, వీధి కుక్కల సమస్యపై చర్చించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జబ్బుల గురించి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉంచవద్దని సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ చీరలను డివిజన్‌లోని అర్హులైన మహిళలకు కార్పొరేటర్ దావూద్ పంపిణీ చేశారు. చీరలు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ దావూద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రజల మధ్యకే వచ్చి పరిష్కరిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికీ చేరేలా చూస్తామని తెలిపారు. 58వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ, ఎస్ఐ, స్పెషల్ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్, ఎంఆర్ఓ ఆఫీస్ అధికారి, డివిజన్ అధ్యక్షురాలు వాసా భారతి, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం రావు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు నాగుల లలిత కుమారి, తిరుపతమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్, జాఫర్, నజీమ్, కార్తీక్, అరుణ, సంధ్య, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 11** : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజకీయ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించారు. బుధవారంతో ప్రధానిగా వరుసగా 4,399 రోజులు పూర్తి చేసుకుని, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానమంత్రి రికార్డును అధిగమించారు. నరేంద్ర మోడీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి మూడోసారి ప్రధానిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో బుధవారం నాటికి ఆయన పదవీకాలం 4,399 రోజులకు చేరుకుంది. ఇప్పటివరకు ఈ రికార్డు దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉండేది. 1952 మే 13న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నెహ్రూ 1964 మే 27న మరణించే వరకు వరుసగా 4,398 రోజులపాటు పదవిలో కొనసాగారు. దీంతో ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం సేవలందించిన నాయకుడిగా మోడీ కొత్త రికార్డు నెలకొల్పారు. ఎన్నికైన తర్వాత వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నాయకుల జాబితాలో నెహ్రూ తర్వాత ఇందిరా గాంధీ మూడో స్థానంలో ఉన్నారు. ఆమె 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులపాటు ప్రధానిగా పనిచేశారు.



### సుపరిపాలన అతిపెద్ద పరీక్ష

#### ఎక్స్ వేదికగా మోడీ పోస్ట్

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధాని నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. భారత్‌లో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నేతగా ఆయన నిలిచారు. ఈసందర్భంగా తన 12 ఏళ్ల పాలనపై మోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. 'ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలడు' అని మోదీ రాసు కొచ్చారు. ఇక, ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేకమంది ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతున్నారు.

### మోడీకి రాష్ట్రపతి అభినందనలు

ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని మోడీకి అభినందనలు తెలిపారు. మోడీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఈ మైలురాయి నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన పాలనలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు.

### విదేశీ నేతల శుభాకాంక్షలు

మోడీ సాధించిన ఈ ఘనతపై పలు దేశాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, అమెరికా ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. భారత అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్ఠ పెంపులో మోడీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.

### చంద్రబాబు, లోకేశ్ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రధాని మోడీకి అభినందనలు తెలిపారు. దేశ అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక సంస్కరణల ద్వారా భారత దేశాన్ని కొత్త దిశగా నడిపించారని కొనియాడారు. కేంద్ర మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, నెహ్రూ రికార్డును అధిగమించడం అనితరసాధ్యమైన ఘనత అని పేర్కొన్నారు.

### బండి సంజయ్ స్పందన

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో మోడీ కొత్త అధ్యాయాన్ని లిఖించారన్నారు. నెహ్రూ రికార్డును అధిగమించడం ద్వారా దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నాయకుడిగా మోడీ నిలిచారని పేర్కొన్నారు. భారత దేశాన్ని ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే నాయకత్వం మోడీదేనని ఆయన అభిప్రాయపడ్డారు.

# పాకిస్థాన్‌లో విషాదం

## పీవోకేలో కూలిన పాక్ హెలికాప్టర్

## 21 మంది సైనికులు మృతి

**ఢిల్లీ:** దాయాది దేశం పాకిస్థాన్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్ ముజఫరాబాద్ సమీపంలో టేకాఫ్ అవుతున్న సమయంలో కూలిపోయింది. సాంకేతిక లోపం కారణంగా కూలిపోయింది. హెలికాప్టర్‌లో ఉన్న సిబ్బంది అందరూ అమరులయ్యారని పాకిస్థాన్ మీడియా తెలిపింది. ఈ ఘటనలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్‌ను ఉటంకిస్తూ పాకిస్థాన్ డాన్ పత్రిక వెల్లడించింది. హెలికాప్టర్‌లో 21 మంది సైనికులు ఉన్నట్లుగా తెలుస్తోంది. అందరూ చనిపోయినట్లుగా సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని అధికారులు వెల్లడించారు. హెలికాప్టర్‌లో ఉన్న సైనిక సిబ్బంది దేశ సేవలో అమరులయ్యారని పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు పాకిస్థాన్ ఆర్మీ దర్యాప్తు ప్రారంభించింది. సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ.. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ముజఫరాబాద్ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన పాకిస్థాన్ సైనిక వర్గాల్లో విషాదాన్ని నింపింది.

### ఎంఐ-17 హెలికాప్టర్ ప్రత్యేక ఇదే

MI-17 అనేది MI-8 నుంచి నవీకరించబడింది. కొత్త వెర్షన్ మిల్ మాస్కో హెలికాప్టర్ ప్లాంట్ ద్వారా నిర్మించారు. రష్యాలో తయారైన అత్యధిక బరువు మోసే రవాణా హెలికాప్టర్ ఇది. ఈ హెలికాప్టర్‌లో 30 మంది సైనికులు, 12 స్ట్రెచర్‌లు, సుమారు 4 వేల సరుకు మోయగలదు. మూడు టన్నుల వరకు బరువు మోయగలదు. రెండు క్లిమోవ్ ఎం3-117 ఇంజిన్‌ల ద్వారా శక్తి పొందుతుంది. గంటలకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది.



## విద్యుత్ మరమత్తు పనులకు సహకరించాలన్న ఏడిఈ

**మెదక్ జిల్లా జూన్ 11:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
శని ,ఆది వారాల్లో మెదక్ పట్టణం ,మెదక్ ,హవేళి ఘనపూర్ మరియు చిన్న శంకరంపేట మండలాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం విద్యుత్తు స్తంభాలు, సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహణ , చెట్టు కొమ్మల నరికివేత తదితర పనుల నిర్వహణకు సహకరించాలన్న మెదక్ విద్యుత్తు శాఖ ఏడీఈ . ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అంతరాయం లేకుండా అందించేందుకు జిలా కేంద్రమైన మెదక్ పట్టణం తో పాటు మెదక్ , హవేళి ఘనపూర్ మరియు చిన్న శంకరంపేట మండలాలలో విద్యుత్తు స్తంభాలు, ,సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహణ ట్రీ కటింగ్తో పాటు ఇతర విద్యుత్తు సంబంధిత మరమ్మతు పనులు నిర్వహించనున్నందున శని ,ఆది వారాల్లో ఆయా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దశల వారిగ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈ , మెదక్ పట్టణ ఏఈ ,మెదక్ మండలం ఏఈ మరియు చిన్న శంకరంపేట మండలం ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్తు తీగలను సరి చేయడం, సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిర్వహణ చేయడంతో పాటు ఇతర పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని ఏడీఈ , ఏఈ లు కోరారు.

# గ్రెనేడ్ పేలుడు విషాదం

- ఉరిలో దుర్ఘటన ఘటన
- ఇద్దరు జవాన్ల మృతి
- విచారణకు ఆదేశాలు జారీ



**జమ్మూ, జూన్** దేశ సరిహద్దుల భద్రత కోసం విధులు నిర్వహిస్తున్న భారత సైన్యంలో విషాదం చోటుచేసుకుంది. జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్‌లో ఉన్న కమాల్‌కోట్ సైనిక శిబిరంలో ప్రమాదవశాత్తు గ్రెనేడ్ పేలడంతో ఇద్దరు భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన సైన్యాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేయగా, మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అధికారిక సమాచారం ప్రకారం సైనిక శిబిరంలో సాధారణ విధుల్లో భాగంగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఒక సిబ్బంది నుంచి మరొక సిబ్బందికి అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సమయంలో అనుకోకుండా ఒక గ్రెనేడ్ పేలింది. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీపంలో ఉన్న ఇద్దరు జవాన్లు తీవ్ర గాయాల పాలయ్యారు. శిబిరంలో ఒక్కసారిగా కలకలం రేగగా, ఇతర సైనికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన జవాన్లను అత్యవసర చికిత్స కోసం సైన్యానికి చెందిన 92 బేస్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వారి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ప్రాణాలు కాపాడలేకపోయారు. చికిత్స పొందుతూ ఇద్దరు జవాన్లు మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. దీంతో సైనిక శిబిరంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై స్పందించిన రక్షణ శాఖ వర్గాలు ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన అని స్పష్టం చేశాయి. ఇందులో ఉగ్రవాదుల ప్రమేయం గానీ, శత్రు దేశాల చర్యలు గానీ, ఇతర బాహ్య శక్తుల పాత్ర గానీ లేదని వెల్లడించాయి. విధి నిర్వహణ సమయంలో చోటుచేసుకున్న ప్రమాదం కారణంగానే ఈ విషాదం సంభవించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు తెలిపాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు సైన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేసింది. గ్రెనేడ్ ఎలా పేలింది, భద్రతా నిబంధనల అమలులో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను విచారణలో పరిశీలించనున్నారు. సాధారణంగా ఇలాంటి ఘటనలు చాలా అరుదుగా జరుగుతాయని, ఆయుధాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో అత్యంత అప్రమత్తత అవసరమని అధికారులు పేర్కొన్నారు. మృతి చెందిన జవాన్ల కుటుంబాలకు భారత సైన్యం, రక్షణ శాఖ అధికారులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం అందాల్సిన ఆర్థిక సాయం, ఉద్యోగ సంబంధిత ప్రయోజనాలు, ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశ సేవలో ఉన్న ఇద్దరు సైనికుల మృతి పట్ల దేశవ్యాప్తంగా సంతాపం వ్యక్తమవుతోంది.

# అభిమానుల్లో భారీ హైప్..!








పాన్ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా .. సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'స్పిరిట్' పై దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్నంటుతు న్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' లాంటి సెన్సేషనల్ సినిమాల తర్వాత సందీప్ రెడ్డి వంగా, ఇప్పుడు ప్రభాస్‌తో మాస్ ఎమోషనల్ పోలీస్ డ్రామా చేయబోతుండటంతో అభిమానుల్లో భారీ హైప్ నెలకొంది. భద్రకాళి పిక్చర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తి కాగా, షూటింగ్ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాను 2026లో ప్రపం చవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ గురువారం రాత్రి 11 గంటలకు 'ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్' అనే 1 నిమిషం 31 సెకండ్ల గ్లింప్స్‌నువిడుదల చేశారు. ఈ వీడియోను తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ,మలయాళ భాషల్లో రిలీజ్ చేశారు. సౌండ్ థీమ్‌ను ప్రత్యేక ంగా డిజైన్ చేసిన సందీప్ వంగా మార్క్ స్టైల్ గ్లింప్స్‌లో బలంగా కనిపించింది. ఐపీఎస్ ఆఫీసర్‌గా ఉన్న ప్రభాస్‌అరెస్ట్ అయ్యే సన్నివేశాలను కేవలం ఆడియో రూపంలో చూపించడం ఆసక్తికరం గా మారింది. ఇందులో ప్రకాశ్ రాజ్ వాయిస్‌తో..“వీడి గురించి విన్నాను యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు.. చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!” అనేది వంగా రైటింగ్ శైలిని గుర్తు చేసింది. ఇక చివర్లో ప్రభాస్ చెప్పిన.. “మిస్టర్ సూపరింటెండెంట్.. నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది” అనే డైలాగ్ గ్లింప్స్ మొత్తానికే హైలైట్‌గా నిలి చింది. ఆ ఒక్క లైన్‌తోనే ఆయన పాత్ర ఇంటెన్స్‌గా, రఫ్‌గా ఉండబో తుందనేది స్పష్టమవుతోంది. సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన సందీప్ వంగా, “సాధారణంగా సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌ను చివర్లో జత చేస్తారు. కానీ 'స్పిరిట్'లో మేము ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగా షాట్లుప్లాన్ చేస్తున్నాం,” అని చెప్పారు. ఇది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ప్రయోగమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నా యి. ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటు వివేక్ ఒబెరాయ్, త్రిప్తి దిమ్రీ, ప్రకాశ్ రాజ్, కాంచన వంటి ప్రముఖనటులు కీలక పాత్రల్లో కనిపించను న్నారు. భారీ సెట్‌లు, టాప్‌టెక్నికల్ టీమ్, అత్యాధునిక యాక్షన్ సీక్వెన్సెస్‌తో సినిమా నిర్మాణం జరుగనుంది. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ' సినిమాలతో బిజీగా ఉన్నారు. వీటితోపాటు త్వరలోనే 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొననున్నారు. సందీప్ వంగా ఈ ప్రాజెక్ట్‌ను సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేయాలని భావిస్తున్నాడు. ఇక తర్వాత ప్రభాస్ లైనప్‌లో 'కల్కి 2898 AD 2', 'సలార్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లు ఉన్నాయి.

# గ్లామర్ తో హీటెక్కిస్తున్న రకుల్..





హీరోయిన్స్ ఒకవైపు సినిమాలలో నటిస్తూనే.. మరొకవైపు సోషల్ మీడియాలో తమ అందంతో ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. అంతేకాదు ఫాలోవర్స్ లో పెంచుకున్న తర్వాత పలు ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ అలా కూడా ఆదాయాన్ని పొందుతున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఫాలోవర్స్ పెరగాలంటే రోజుకు ఒక గ్లామర్ ట్రీట్ ఇవ్వాల్సిందే అనే రేంజ్ లో ప్రస్తుతం ట్రెండ్ నడుస్తోంది అంటూ నెటిజన్లు కూడా కామెంట్లు చేస్తూ ఉంటారు. మరోవైపు ఈ మధ్యకాలంలో హీరోయిన్స్ సినిమా షూటింగ్ లతో బిజీగా ఉ న్నప్పటికీ.. మరోవైపు అభిమానులకు చేరువ అవ్వడానికి నిత్యం ఫోటోషూట్ తో ఆకట్టుకుంటున్నారు. అందులో భాగంగానే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా తన గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. బ్లాక్ కలర్ లెహంగా ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్ లో సిల్వర్ కలర్ హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన ఒక కోట్ ధరించి.. తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. ముఖ్యంగా గార్జియస్ లుక్ లో అదిరిపోయే స్టిల్స్ ఇచ్చి మరింత అందంగా కనిపిస్తోంది ఈ ముద్దుగుమ్మ. తన మెడను ప్రత్యేకంగా డిజైన్ చేసిన జువెలరీ తో ఫుల్ ఫిల్ చేసుకుంది. ఇక మత్తెక్కించే కళ్ళతో.. మరింత అందంగా ముస్తాబయింది. తాజాగా ఓవర్ లోడెడ్ గ్లామర్ డోస్ తో అభిమానుల ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది . అదిరిపోయే ఫోజులు ఇవ్వడంతో ఆ ఫోజులకే ఫిదా అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే రకుల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రకుల్ ప్రీత్ సింగ్ విషయానికి వస్తే.. కెరటం అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో మరింత పాపులారిటీ దక్కించుకుంది. “ప్రార్థన ప్రతి రూపాయి కౌంటింగ్ ఇక్కడ” అనే డైలాగ్ తో ఊహించని క్రేజ్ సొంతం చేసుకుంది. రకుల్ ప్రీత్ సింగ్ ఈ సినిమా తర్వాత లౌక్యం, కరెంటు తీగ, కిక్ 2 , పండగ చేసుకో, బ్రూస్ లీ, నాన్నకు ప్రేమతో,సరైనోడు, ధ్రువ, రారండోయ్ వేడుక చూద్దాం, జయ జానకి నాయక , స్పైడర్ ఇలా పలు తెలుగు చిత్రాలలో పలువురు స్టార్ హీరోల సరసన నటించి భారీ పాపులారిటీ అందు కుంది. ఇక తెలుగులో నాగార్జున సరసన మన్మధుడు 2 సినిమాలో నటించి విమర్శలు ఎదుర్కొన్న ఈమె.. ఆ తర్వాత చెక్ సినిమాలో నటించి డిజాస్టర్ ను మూటగట్టుకుంది. ఇక ఆ తర్వాత ఈమె నటించిన ఎన్నో సినిమాలు ఈమెకు పెద్దగా విజయాన్ని అందించలేదు.

# మళ్లీ సినిమాలు చేస్తా: ఇలియానా..



గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవ డమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు.

అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# 'రామాయణ'లో కాజల్ అగర్వాల్ పాత్రపై అందరిలో ఆసక్తి









టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన కాజల్ అగర్వాల్, వివాహం అనంతరం సినిమాల ఎంపికలో మార్పులు చేస్తూ, ఇప్పుడు మరింత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో భాగమవుతున్నారు. ఇటీవల భగవంత్ కేసరి, కన్నప్ప వంటి చిత్రాల్లో నటించిన ఆమె, ఇప్పుడు భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా రూపొం దుతున్న రామాయణ సినిమాలో భాగమవుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తు న్నారు. పురాణ గాథ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. గత కొంతకాలం గా ఆమె రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో నటిస్తున్నారని వస్తున్న వార్తలను తాజాగా ఆమె స్వయంగా ధృవీకరించారు. రీసెంట్‌గా సోషల్ మీడియా వేదికగా కాజల్ అగర్వాల్ 'రామాయణం' గ్లింప్స్‌ను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. “ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగింది. ఇప్పుడు యావత్ ప్రపంచం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోనుంది. ఇలాంటి గొప్ప సినిమాలో భాగమవడం నాకు గర్వంగా ఉంది” అంటూ ఆమె రాసుకొచ్చారు. ఈ సినిమాలో స్టార్ క్యాస్టింగ్ కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచుతోంది. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. అలాగే సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో, యష్ రావణాసురుడిగా కనిపించనున్నారు. ఈ భారీ చిత్రాన్ని నిర్మాత నమిత్ మల్హోత్రా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయనుండగా, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఏది ఏమైన, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో కనిపించనున్న వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఆమె నటనపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం కాజల్ షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# కొరియన్ భాషలో కూడా నటించాలనుందట..!

## హాట్ టాపిక్‌గా రష్మిక మందన్నా కామెంట్స్



బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వచ్చిన చిత్రం థామా. హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 21న విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. మరోవైపు ఇటీవలే తెలుగులో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్న రష్మిక ఓ ఆసక్తికర విషయాన్ని అభిమానులు, ఫాలోవర్లతో షేర్ చేసుకుంది. తన ఫిల్మోగ్రఫీలో భిన్నమైన సినిమా లుండేలా ప్లాన్ చేసుకునే రష్మిక కొరియన్ సినిమా చేయడంపై అడిగిన ప్రశ్నకు స్పందించింది. అవును.. కొరియన్ డ్రామా చేయాల నుకుంటున్నా. అవి చాలా ఫన్‌గా ఉంటాయి. కానీ వాళ్లు (మేకర్స్) నాకు ఏం ఇస్తున్నారనే దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే నేను స్క్రీన్‌పై ఏం చేయగలనో మీకు తెలుసు..

కథ నాకు సెట్ అవుతుందనిపిస్తే కొరియన్ ప్రాజెక్ట్ చేసేందుకు రెడీనంటూ చెప్పుకొచ్చింది. నాకు కొరియన్ సినిమాలపై ప్రేమ కోవిడ్‌టైంలోనే మొదలైంది. కోవిడ్ సమయంలో నా చేతిలో చాలా టైం ఉంది కాబట్టి కొరియన్ డ్రామాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. ప్రతీ కొరియన్ డ్రామా 16 ఎపిసోడ్స్‌గా ఉ ంటుంది. అంటే మీరు ఒక కొరియన్ ప్రాజెక్ట్‌ను స్క్రీన్‌పై చూడాలంటే రోజులో 16 గంటలు కేటాయించవచ్చన్నది రష్మిక మందన్నా. ఈ కామెంట్స్‌తో ఇక రాబోయే కాలంలో కొరియన్ సినిమాలు కూడా చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని రష్మిక హింట్ ఇచ్చేస్తుంది.

# మగవాళ్లకు ఒక రూల్.. ఆడవాళ్లకు ఒక రూలా?”



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయుగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు. సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. “మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను” అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com